క్లుప్తంగా

రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం

మోటకొండూర్: రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో యొల్లంల సంజీవరెడ్డి, గంగపురం మల్లేష్, బోయిని ఝాన్సీ, పచ్చిమట్ల మదార్‌గౌడ్, శీల బాలకృష్ణ, నెమ్మాణి సుబ్రమణ్యం, కొంతం మోహన్‌రెడ్డి, రఘునాథరాజు, శ్రీనివాస్, క్యాసగల్ల చందు, బుగ్గ కొమురయ్య ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, భాష బోయిన ఉప్పలయ్య యాదవ్, కోరె భిక్షపతి, కాంబోజు భాను, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, నాయకులు కోరె వెంకన్న, సోలిపురం అరుణ, బీసు ధనలక్ష్మి, గనగాని మల్లేశం గౌడ్, సుంచు నాగరాజు. గడ్డం సతీష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో అమలవుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. అమృత్ పథకం కింద రూ.12 కోట్ల వ్యయంతో చేపట్టిన మంచి నీటి సరఫరా, ట్యాంకు పనులను, రూ.4 కోట్ల వ్యయంతో జరుగుతున్న మున్సిపల్ భవన పనులను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్, పబ్లిక్ హెల్త్ డీఈఈ మనోహరా, ఏఈలు సురేష్, లక్ష్మీనర్సింహా రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

భువనగిరి: మండలంలోని అనంతారం గ్రామ పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే, పగిడిపల్లి గ్రామ పరిధిలోని ఎస్టీ గిరిజన గ్రామీణ ఆశ్రమ పాఠశాలల్లో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వడదెబ్బ తగలకుండా విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు యామిని, శృతి, వైద్యులు మురళీమోహన్, విజయ, వసుద, సురేష్‌కుమార్, శోభ, లింగలక్ష్మి పాల్గొన్నారు.

నాగారంలో..

వలిగొండ : మండంలోని నాగారం గ్రామంలో మత్యాద్రి ఆస్పత్రి వారి సౌజన్యంతో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశ్విని, డాక్టర్ సాయికుమార్, ఆసుపత్రి మేనేజర్ సుధాకర్, నరసింహ చారి పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

రాజాపేట : మండలంలోని బంటుగూడెం నుంచి నర్సాపురం వైపు వెళ్లే దారిని కబ్జా చేసిన వా రిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బంటుగూడెం రైతులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో గొల్లెన స్వామి, చిన్న కనకయ్య, కర్రె కనకయ్య, ఎల్మ రాజు, గొల్లెన ప్రశాంత్, శేఖర్, నాగరాజు, కర్రె సత్తమ్మ, ఎల్లమ్మ, జానమ్మ, ఆండాలు, గణేష్, స్వరూప, రజిత, కనకయ్య పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని..

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామంలో ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చిన వారికి వెంటనే స్థలాలు అప్పగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుంటోజు శ్రీనివాసచారి. దోనూరు నర్సింహారెడ్డి, దొంతగోని పెద్దులు, మండల కార్యదర్శి దోడయాదిరెడ్డి, రాములు, లాలయ్య, అమరేందర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

భువనగిరిటౌన్ : మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకల ఘనంగా నిర్వహించాలని పూలే జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద చేసిన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ రామలింగం , బీసీ సంక్షేమాధికారి యాదయ్యలతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, బిసి నాయకులు చిన్నగారి కృష్ణ, తాడూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు .

హోమియోపతి వైద్యానికి ప్రజాదరణ

చౌటుప్పల్ : ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు హోమియోపతి వైద్య విధానానికి డిమాండ్ పెరుగుతోందని తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. హోమియోపతి వైద్యం ఎంతో గొప్పదన్నారు. హోమియోపతి వైద్యాన్ని మరింతగా విస్తృత పర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి పీహెచ్‌సీ పరిధిలో హోమియోపతి విభాగాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి గ్రామీణ ప్రాంత ప్రజలకు హోమియో వైద్యాన్ని చేరువ చేయాలన్నారు.

నిధులు మంజూరైనా.. పనులు సున్నా!

- ముందుకుసాగని ఆత్మకూర్(ఎం) బీటీ రెన్యూవల్ పనులు
- టెండర్ ప్రక్రియ పూర్తయినా అగ్రిమెంట్‌లో ఆలస్యం
- గుంతల రోడ్డుపైనే ప్రయాణం
- ఇబ్బందులు పడుతున్న మండల వాసులు


ఆత్మకూరు(ఎం)లో బీటీ ధ్వంసమై గుంతలమయంగా కనిపిస్తున్న రోడ్డు

ఆత్మకూరు(ఎం): రాయగిరి–మోత్కూరు మెయిన్ రోడ్డు నుంచి ఆత్మకూర్(ఎం) గ్రామంలోకి తలపెట్టిన బీటీ రెన్యువల్, రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ పనులు ముందుకు సాగడంలేదు. మూడు నెలల క్రితం రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినా నేటికీ ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. దీంతో ప్రస్తుతం ఉన్న రోడ్డు గుంతలమయంగా ఉండడంతో ఈ రోడ్డు మీదగానే మండల కేంద్రం ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు.

జనవరిలో పనులు ప్రాంభించినా..

రాయిగిరి–మోత్కూరు మెయిన్ రోడ్డు నుంచి ఆత్మకూర్(ఎం) గ్రామం లోపలికి శ్రీరామలింగేశ్వర దేవాలయం వరకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ రూట్‌లో బీటీ రెన్యువల్, రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రూ.180లక్షలు నిధులు మంజూరైనా నిర్మాణ పనులకు మోక్షం కలగలేదు. తర్వాత ప్రభుత్వం మారడంతో తిరిగి బీటీ రెన్యువల్, రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటుకు రూ.175లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు మాత్రమే రోడ్డు వెడల్పు చేయాల్సి ఉండగా ఈ ఏడాది జనవరి 9వ తేదీన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ పనులకు ఈఎస్‌సీ కార్యాలయం నుంచి టెండర్‌ను దక్కించుకున్న జీహెచ్‌కే సంస్థకు అగ్రిమెంట్ చేసుకోవాల్సిందిగా లెటర్ పెట్టినట్లు తెలిసింది. అగ్రిమెంట్ జాప్యం వల్లే రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోయినట్లు సమాచారం . రోడ్డు వెడల్పు నిర్మాణంలో భాగంగా అంగడి ప్రాంతం నుంచి కొద్దిదూరం వరకు ప్రస్తుతం ఉన్న బీటీ రోడ్డుకు ఇరువైపులా జేసీబీతో చదును చేశారు తప్పితే ఎలాంటి పురోగతి లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టి వేగవంతంగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నిధులు మంజూరైనా పనులు జరగట్లేదు



ఆత్మకూరు(ఎం) మెయిన్ రోడ్డు నుంచి గ్రామం లోపలి వరకు బీటీ రెన్యువల్, వెడల్పు పనులకు నిధులు మంజూరైనా పనుల విషయంలో అధికారులు జాప్యం చేస్తున్నారు. గుంతలరోడ్డు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పనులు మొదలు పెట్టాలి. – మజ్జిగ నరేష్, ఆత్మకూరు(ఎం)

అగ్రిమెంట్ జాప్యం వల్లే..



బీటీ రెన్యువల్, రోడ్డు వెడల్పు నిర్మాణ పనులను జీహెచ్‌కే సంస్థకు అప్పగించారు. సంబంధిత కాంట్రాక్టర్ ఇంకా అగ్రిమెంట్ చేసుకోలేదు. ఈఎన్‌సీ కార్యాలయం నుంచి లేఖ అందజేశాం. అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తిచేసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలి. – సుధాకర్, పీఆర్ ఏఈ, ఆత్మకూరు(ఎం)

పోషకాహారంపై అవగాహన కల్పించాలి

భువనగిరిటౌన్ : గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించాలి పోషకాహార లోపాన్ని జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో పోషణ పక్షోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పోషకాహారం ప్రాముఖ్యతపై విద్యార్థులకు క్విజ్, రంగోలి, వ్యాస రచన పోటీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సీడీపీఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సీడీపీఓ శాగటి శైలజ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

వలిగొండ : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మహిళా శిశుసంక్షేమ శాఖ సూపర్‌వైజర్ గోద ధనమ్మ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం 2లో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గుణుగుంట్ల బాల విజయ, ఆయా షాహీన్, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.


భువనగిరి ఏరియా ఆస్పత్రిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి

మాతాశిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు

యాదగిరిగుట్ట రూరల్: మాతాశిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చైల్డ్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామకృష్ణ అన్నారు. మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో గురువారం పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్, వైద్య శాఖ సమన్వయంతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వసత కుమారి, హెచ్ఇ సత్యనారాయణ, నర్సింహా, ప్రసాంత్, కవిత, సీడీపీఓ, ఎంపీహెచ్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి టేబుల్ ఫ్యాన్లు బహూకరణ

భువనగిరిటౌన్ : పట్టణంలోని ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్, డాక్టర్ చావా ఆశ్లేష ఆధ్వర్యంలో గురువారం జిల్లా గ్రంథాలయానికి రెండు టేబుల్ ఫ్యాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, కార్యదర్శి సుదీర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, చావ ఫౌండేషన్ చావా లింగారావు, అనురాధ, అకృతి ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

వలిగొండ : చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవగాహన అవసరమని పారా లీగల్ వలంటీర్ బత్తుల గణేష్ అన్నారు. గురువారం మండలంలోని లోతుకుంటలోగల మోడల్ స్కూల్, కాలేజీని ఆయన సందర్శించారు. పాఠశాలలో ఏర్పాటు చేయబోయే లీగల్ ఎయిడ్ క్లినిక్ ఉపయోగం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కానుగంటి శ్రీశైలం, ప్రిన్సిపాల్ రహీస్ ఉన్నీసా బేగం, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధర తగ్గించాలని నిరసనలు

భువనగిరిటౌన్ : పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం ఐద్వా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి , గౌటి మంగమ్మ, సైదమ్మ ,కడబోయిన లక్ష్మీబాయి,లక్ష్మి, బొమ్మారం యశోద, బట్టు కష్ణవేణి, షమీం, రేష్మ బేగం, ఆస్వీయ పాల్గొన్నారు.

మోటకొండూర్: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు, పల్లె వెంకన్న, సుదగాని వెంకటేష్, పల్లె శ్రీను, బొలగాని అశోక్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు జూకంటి పౌల్ డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, గ్యార భాస్కర్, బాల రాజు, సిద్దులు, ఐలయ్యపాల్గొన్నారు.


మోత్కూరు : వలిగొండ-తొర్రూర్ రహదారిపై రాస్తారోకో చేస్తున్న నాయకులు

మోత్కూరు : పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని పాలడుగులో వలిగొండ–తొర్రూరు జాతీయ రహదారిపై గురువారం సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు దడిపల్లి ప్రభాకర్, కొంపెల్లి ముత్తమ్మ, కొంపెల్లి గంగయ్య, యాదగిరి, చింతకింది సోమరాజ్, సైదులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెంలో గురువారం సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లు రోడ్డుపై పెట్టి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు శానగొండ వెంకటేశ్వర్లు, కల్లుగీత కార్మికసంఘం నాయకుడు ఎర్ర రవిందర్, పొట్లచెర్వు నాగయ్య, సాగర్ల శేఖర్, గునగంటి మల్లేశం, శానగొండ రాము, ఆకిటి మల్లేశం, సుమలత, గాయత్రీ, అండాలు, లక్ష్మమ్మ, వెంకమ్మ, పార్వతమ్మ, బొందమ్మ పాల్గొన్నారు.

తెలంగాణలో బీజేపీని అడ్డుకోలేరు

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

బొమ్మలరామారం : వంద మంది రేవంత్‌రెడ్డిలు వచ్చినా తెలంగాణలో బీజేపీని అడ్డుకోలేరని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో గురువారం గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గోడలపై వాల్ పోస్టర్‌లు రాసుకునే రేవంత్ రెడ్డికి రాజకీయ భిక్ష పెట్టిందే బీజేపీ అని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్‌ను ఇంటికి పంపేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధగా ఉన్నారన్నారు. అంతకు ముందు భ్రమరాంభ మల్లిఖార్జున ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రంగా రామాగౌడ్, ఫక్కీరు రాజేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు వినోద్ నాయక్, గుర్రం ప్రవీణ్ రెడ్డి, కందూరి అచ్చయ్య, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్, మహేష్ గౌడ్, నర్సింహ్మా రెడ్డి, రవీందర్ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

వలిగొండ : బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. గావ్ చలో కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని గోకారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాల సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు ఏలే చంద్రశేఖర్, జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, బోళ్ల సుదర్శన్, దంతూరి సత్తయ్య, కందుల తానీషా, రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మంద నర్సింహా, లోడే లింగ స్వామి, మారోజు అనిల్, వెంకటేశం, పాల్గొన్నారు.


బొమ్మలరామారం : ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న కాసం వెంకటేశ్వర్లు


చౌటుప్పల్ : కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కోసం బీజేపీ ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, బీజేపీ మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, వనం ధనుంజయ్య, గోశిక పురుషోత్తం పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో గురువారం గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ తుమ్మల మురళీధర్, మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి నాయకులు అంకిరెడ్డి శ్రీనివాస్, లక్ష్మి, బైరి మహేందర్‌గౌడ్, తేరాల శంకర్, అమరేందర్, శ్రీకాంత్, మిట్టపల్లి భాస్కర్, రాజు, రవి పలువురు నాయకులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. 5వ బూత్‌లో బూత్ అధ్యక్షుడు మాదు శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు చాడ మంజుల, గుజ్జ సోమనర్సయ్య, కూరాకుల వెంకన్న, గౌరు శ్రీనివాస్, సోమయ్య, మల్లేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

యాదగిరిగుట్ట: బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు.గురువారం పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆగమాగం చేస్తుందన్నారు. ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15నెలల్లోనే కరువు వచ్చిందన్నారు. సభకు ఆలేరు నియోజకవర్గం నుంచి 20వేల మందిని తరలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, నాయకులు కసావు శ్రీనివాస్‌గౌడ్, మిట్ట వెంకటయ్య, పేరబోయిన సత్యనారాయణ, అంకం నర్సింహ, కొన్యాల నర్సింహారెడ్డి, ముక్కెర్ల సతీష్, చిత్తర్ల బాలయ్య, బీమగాని నర్సింహగౌడ్, బూడిద అయిలయ్య, మిట్ట అరుణ్, మాటూరి బాలయ్య, ఆరె శ్రీధర్, గునగంటి బాబురావుగౌడ్, ఆకుల శ్రీనివాస్, శారాజీ రాజేష్ యాదవ్, గడ్డం చంద్రం, యాకూబ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

మోటకొండూర్: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు అమ్మనబోలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నాణ్యమైన వడ్లను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, ఝెల్లంల సంజీవ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, తహసీల్దార్ నాగదివ్య, ఏఓ రమాదేవి, ఎంపీడీఓ ఇందిర, ఎగ్గిడి బాలయ్య, తండ పాండు రంగయ్య గౌడ్, గంగపురం మల్లేష్, భూమండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

ఆలేరురూరల్ : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం పట్టణంలోని మార్కెట్ యార్డు, కొలనుపాక గ్రామాల్లో పీఏసీఎస్ , ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మొగులుగాని మల్లేషం, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, వనజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆరె ప్రశాంత్, చంద్రకళ, కట్టెగొమ్ముల ఎజాజ్, సాగర్ రెడ్డి, గందమల్ల అశోక్, ముదిగొండ శ్రీకాంత్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

ఎమ్మెల్యేను నిలదీసిన రైతులు

కొలనుపాక గ్రామంలో 20 చెరువులు ఉండగా గోదావరి నీటి ఒక్క చెరువు ఎందుకు నింపలేదని ధాన్యం కొనుగోలు ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను పలువురు రైతులు నిలదీశారు. కాగా వారిపై ఎమ్మెల్యే ఆగ్రహించారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

రామన్నపేట : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ గ్రామాల్లో ఎఫ్‌పీఓ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీఖాన్, డైరెక్టర్లు పెద్దగోని వెంకటేశం, దిండిగాల సత్తయ్య, నాయకులు కడారి సత్తయ్య, మదూరి జ్యోతీ, రచ్చ లక్ష్మన్, గాదె శోభారాణి, మామిడి పద్మారెడ్డి, ఎండీ రెహాన్, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ జమీరొద్దిన్, బత్తుల నవీన్‌కుమార్, గుండాల సతీష్, అయ్యాడపు నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.


మోటకొండూర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో శ్రీ మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఎం.ఉపేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దాసరి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ కొంపెల్లి లలిత, ఏఓ వడ్డేమాన్ కీర్తి, ఏఈఓ అంబటి వేణు, రైతు సంఘం అధ్యక్షుడు వల్లపు సైదులు, మాజీ సర్పంచ్ మరిపల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అంతటి నర్సయ్య, హమాలీ సంఘం అధ్యక్షులు వెండి యాదగిరి, రైతులు సింగిరెడ్డి నర్సింహ్మారెడ్డి, యాస మాధవి, ఉప్పలయ్య, నారాయణ, శ్రీరాములు, లక్ష్మారెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి, బ్రహ్మణపల్లి, సుద్దాల, అనంతారం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్‌లు అయిలయ్య, సువర్ణ, అంజయ్య, సాగర్‌రెడ్డి, ఉప్పలయ్య, శ్రీనివాస్, సీఈవో నాగయ్య పాల్గొన్నారు.


రామన్నపేట : దుబ్బాకలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

అడ్డగూడూరు : మండలంలోని కోటమర్తి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ శేశగిరిరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఓ పాండురంగాచారి, ఏపీఎం వెంకటేశ్వరు, సీసీలు యాదయ్య, ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి , డైరెక్టర్ చిత్తలూరి సోమన్న, విద్యాసాగర్, అల్లె కల్పన , పాశం సత్యనారాయణ, స్వాతి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోయాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, కవిడె మహేందర్, మాజీ సర్పంచ్ బైరగాని పుల్లయ్య, రాజు, పాండురాజు బాలయ్య, అశోక్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంతో పాటు సర్వేపల్లి, మొరిపిరాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తహసీల్దార్ వి. లావణ్య ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం పావని, ఆర్ఐ వై. మల్లిఖార్జునరావు, ఏఈఓ మనీష, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, గజరాజు కాశీనాథ్, రచ్చ పాల్గొన్నారు.

సన్నబియ్యం లబ్ధిదారుల ఇళ్లలో సహపంక్తి భోజనాలు


మోటకొండూర్ : క్యాసగల్ల స్వామి ఇంట్లో భోజనం చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య


రామన్నపేట : బోటిమీదిగూడెంలో మేకల కుమార్ ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు గ్రామంలో సన్న బియ్యం లబ్దిదారుడు క్యాసగల్ల స్వామి ఇంట్లో గురువారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహపంక్తి భోజనం చేశారు. సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, ఝెల్లంల సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, మల్లేష్, శీల బాలకృష్ణ, చందు, విశ్వనాథం, ఎలేందర్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని బోటిమీదిగూడెంకు చెందిన మేకల కుమార్–మమతల ఇంట్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం సన్న బియ్యంతో వండిన భోజనం చేశారు. బోటిమీది గూడెంలో అందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని, అంతర్గతరోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట పలువురు అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.

పబ్లిక్ రీడింగ్ రూమ్ పరిశీలన

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో గల పబ్లిక్ రీడింగ్ రూమ్‌లను గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైజ్‌చిస్తీ సందర్శించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుధీర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, వెంకటేష్, సలావుద్దీన్, మహమ్మద్ అమానతుల్లా, రాజశేఖర్ రెడ్డి, సర్వేశం ఉన్నారు.

గ్రేడింగ్ విధానంలోనే ఫలితాలు విడుదల చేయాలి

భువనగిరి : పదో తరగతి ఫలితాలను గ్రేడింగ్ విధానంలో విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం డీఈఓకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మిర్యాల దుర్గాప్రసాద్, బట్టిరెడ్డి రవీందర్‌రెడ్డి, యాదయ్య, నోముల బస్వారెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అన్నిరకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

భూదాన్‌పోచంపల్లి : అన్ని రకాల వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, సీనియర్ నాయకుడు గూడురు అంజిరెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడురు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి, జంగారెడ్డి, కోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బృందావన్ కాల్వ సర్వే అడ్డగింత

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలో బృందావన్ కాల్వ సర్వేను గురువారం ఆ గ్రామ రైతులు చల్లా లక్ష్మి, చ స్వామి అడ్డుకున్నారు. కోట్ల విలువ చేసే తమ భూముల నుంచి బృందావన్ కాల్వను తీయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే తాము సర్వే చేస్తున్నామని ఐబీ వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణయ్య తెలిపారు. ఆయన వెంట సర్వేయర్ సుష్మ, ఆర్ఐ సుమన్ తదితరులు ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యవసాయాధికారిణిగా శైలజ గురువారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని పరిశోధన కేంద్రంలో పనిచేస్తున్న ఈమె బదిలీపై ఇక్కడి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన కె. శైలజ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు.

నేవూరి పిచ్చమ్మకు నివాళి

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేవూరి ధర్మేందర్‌రెడ్డి తల్లి పిచ్చమ్మ ఇటీవల మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్‌లు గురువారం ధర్మేందర్‌ను పరామర్శించి పిచ్చమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో చింతల వెంకటేశ్వర రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ సందీప్‌రెడ్డి, గుజ్జ దీపికాయుగేంధర్, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి, నాయకులు మల్లిఖార్జున్‌రెడ్డి, రమేష్, మహేంద్రనాథ్, యాకూబ్‌రెడ్డి, రాజిరెడ్డి, విష్ణు పలువురు నాయకులు తదితరరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని వినతి

యాదగిరిగుట్ట: పట్టణంలో గుంతలమయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం రోడ్డు భవనాల శాఖ ఈఈ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. వినతి ఇచ్చిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, పేరబోయిన పెంటయ్య, పేరబోయిన బంగారి, మాటూరు మల్లయ్య, నిమ్మతోట భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బచావో మార్చ్‌ను విజయవంతం చేయాలి

భువనగిరిటౌన్ : ఈనెల 13న హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించనున్న వక్ఫ్ బచావో మార్చ్ ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీఉద్దీన్ గౌరీ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారు.